టిఫిన్ సెంటర్లో ఆకస్మిక తనిఖీలు

10 గృహ సిలిండర్ల స్వాధీనం

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలం ఏనుగుమహల్ గ్రామంలోని టిఫిన్ సెంటర్లో అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సాయి టిఫిన్స్ సెంటర్ పై అధికారులు దాడులు నిర్వహించారు. సాయి టిఫిన్ సెంటర్లో గృహ సంబంధ గ్యాస్ సిలిండర్‌లను వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గృహ సిలిండర్‌లను వాణిజ్య ప్రయోజనం కోసం వినియోగిస్తున్నారని అధికారులు గుర్తించారు. వెంటనే 10 డొమెస్టిక్ గృహ సిలిండర్‌లను స్వాధీనం చేసుకున్నారు. హెూటల్ యజమాని సలాది శివపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రీజనల్ ఇన్‌చార్జి కె. కుమార్ మాట్లాడుతూ గృహ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గంగలకుర్రు అగ్రహారంలో గడప గడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్దిదారులకు నాలుగేళ్లలో పొందిన సంక్షేమ పథకాల బుక్‌లెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి, సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ విత్తనాల దుర్గాభవాని ఇంద్ర శేఖర్, సొసైటీ చైర్మన్ మట్టపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి సీఎం ప్రోత్సాహం

విశాలాంధ్ర - అన్నవరం : అన్నవరంలో మంగళవారం వైయస్సార్ సిపి నాయకుడు పలివెల సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా ఎమ్ఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ పాల్గొన్నారు. ఇజ్రాయల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాల మాదిగలను రెండు కళ్ళుగా చూసుకుంటూ వెన్నంటి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఆయన మాదిగల పట్ల చూపిస్తున్న ప్రేమ అమోఘమని అన్నారు. అనంతరం పలివెల సతీష్ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్‌ను గజమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అన్నవరం సర్పంచ్ శెట్టిబతుల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ దర్యాప్తు

విశాలాంధ్ర - రౌతులపూడి : ఈ నెల 13వ తేదీన దాడి చేసి కులం పేరుతో దూషించారని రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటిమల్లా రాజ్యలక్ష్మి అన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దర్యాప్తు విషయమై డిఎస్‌పి బి అప్పారావు విచారణ చేపట్టారు. ఎంపీపీ కంటిమల్లా రాజ్యలక్ష్మి ఇంటి వద్ద పలువురు సాక్షులను విచారించి వివరాలను రికార్డు చేశారు. విచారణలో సాక్షులు ఇచ్చిన వివరాల ఆధారంగా తగు నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్టు డిఎస్పి అప్పారావు అన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు, కానిస్టేబుల్ రమణ ఆయన వెంట ఉన్నారు.

ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజలందరికీ వైద్య సేవలు అందించేలా పని చేయాలని పెద్దాపురం డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓపి. సరిత సిబ్బందిని ఆదేశించారు. జగ్గంపేట 2 సచివాలయ పరిధిలో కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. సిబ్బంది ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ పరీక్షలు వంటివి తనిఖీ చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జగ్గంపేట గ్రామ ఉప సర్పంచ్ బందారు రాజా మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య కోసం గ్రామాల్లోనే ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రవేశ పెట్టారని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగన్న కాలనీలో ప్రస్తుతం 600 కుటుంబాలు నివసిస్తున్నాయని వారికి వైద్య సేవలు అందించడానికి ప్రత్యేకంగా ఆరోగ్య సిబ్బందిని నియమించాలని డిఎం అండ్ హెచ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజపూడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. గౌతమి, 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిడిపిఓ ఎం. పూర్ణిమ, అంగన్వాడీ సూపర్ వైజర్‌లు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జన జాగృతి సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - సామర్లకోట : ఎమ్మార్పీయస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే జన జాగృతి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. స్థానిక పెన్షన్లైన్‌లో జన జాగృతి సభ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా నాయకులు వల్లూరి నాని, నందిక చక్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాయకులు బ్రహ్మయ్య విచ్చేశారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీయస్ లక్ష్యాలను సాధించేందుకు ప్రతివారు కంకణబద్దులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిడిపి స్టాలిన్, వల్లూరి సత్యవతి, కొమ్ము చినబాబు, పైడిమల్ల జాషువా, ముప్పిడి భూలక్ష్మి, మిరియాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం ఎంఈఓ 2గా పచ్చా సాహెబ్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆత్రేయపురం మండలానికి రెండవ మండల విద్యా శాఖాధికారిగా మహమ్మద్ పచ్చా సాహెబ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వం ప్రతి మండలానికి రెండవ మండల విద్యా శాఖాధికారి పోస్టు మంజూరు చేసిన విషయం తెలిసిందే. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సాహెబ్‌నకు మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, మండల మొదటి విద్యాశాఖాధికారి పివి ప్రసాదరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌వి ఎన్‌ఎస్‌ఎస్ ప్రసాద్, మురళీ కృష్ణ, సురేష్, సాయిరాం, సుధాకర్, అదృష్టం, దుర్గ, సత్యనారాయణ, శ్యామ్, రామకృష్ణ, గోవిందు, ఆఫీసు సిబ్బంది రాంబాబు, ప్రశాంతి, సిఆర్‌పిలు రాజేంద్ర, ఆత్మారావు, సుధాకర్, జాన్, ఐఈఆర్‌టిలు మేరీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల వేదికగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ

- భూపాలపట్నం సచివాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్
- జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవిలత

విశాలాంధ్ర - రాజానగరం : రెవిన్యూ శాఖలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మండలంలోని భూపాలపట్నం గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ తో కలిసి జిల్లా కలెక్టర్ మాధవిలత మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.దీనిలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌర సేవలు అందించే సామర్థ్యం పెంచే క్రమంలో సచివాలయాలు ద్వారా ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో పలు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుకు తీసుకుని వెళ్ళడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో రెవిన్యూ సేవలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పారదర్శకంగా పౌర సేవల్ని అందించే క్రమంలో గ్రామ సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ అంశంలో పారదర్శకతకు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, ఆ క్రమంలో సచివాలయాలు వేదిక కావడంపట్ల ప్రజల నుంచి కూడా హర్షం వ్యక్తం చెయ్యడం జరిగిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ఇకపై గ్రామ రెవెన్యూ అధికారి జాయింట్ సబ్ రిజిష్టర్ హెూదాలో రిజిస్ట్రేషన్స్ నిర్వహిస్తారన్నారు. దస్తావేజులు,అన్ని రకముల దస్తావేజులు రిజిస్ట్రేషన్లు ,ఈసిలు,మార్కెట్ విలువ, హిందూ, ప్రత్యేక వివహాల రిజిస్ట్రేషన్ వంటి పౌర సేవలు పొందవచ్చు అని తెలిపారు .

కలెక్టర్ సమక్షంలో రిజిస్ట్రేషన్: భూపాలపట్నం సచివాలయంలో కె.భరత్ జైన్ అనే వ్యక్తి తన ఇంటి స్థలాన్ని విక్రమ్ సింగ్ రాథోడ్ అనే వ్యక్తి పేరున రిజిస్ట్రేషన్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సచివాలయ, గ్రామ రెవెన్యూ సిబ్బందిని, అమ్మకం, కొనుగోలు దారులను అభినందించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎ.చైత్ర వర్షిణి, తహశీల్దార్ పవన్ కుమార్, సచివాలయ కార్యదర్శి పి.గిరీష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి వై .బాపిరాజు, జెడ్పీటీసీ సభ్యులు వాసంసెట్టి పెద్ద వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ మెరుగుపరచాలి

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి రైల్వే గేట్ వరకు ఉన్న ప్రధాన డ్రైనును వెంటనే శుభ్రపరచాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం ప్రధాన మురుగు కాలువను పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ 20 రోజుల క్రితం వేసిన పెను గాలులకు పెద్ద పెద్ద వృక్షాలు కూలిపోయి మురికి కాలువలో పడిపోయినా ఇప్పటివరకు స్పందించలేదని దీని వల్ల రేపు వర్షాలు వస్తే పది పదిహేను వార్డుల వరకు ముంపునకు గురైపోతాయని వారం రోజుల్లో తొలగించకపోతే ప్రజలతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తానని అన్నారు. పట్నంలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మునిసిపల్ అధికారులను హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కౌన్సిలర్ బలుసు వాసు, దేవల్ల శివ, కంటే బాబు, పదాల వీరబాబు, పైన శ్రీనివాస్, కాళ్ళ రవీంద్ర, మొండెం సరయ్య తదితరులు భారీగా పాల్గొన్నారు.

కోడి వ్యర్థాల దుర్వాసన

రైతులకు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర - సీతానగరం: కోడి వ్యర్థాలతో వస్తున్న దుర్వాసనతో రైతులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. మండలంలో చినకొండేపూడి గ్రామ పంచాయతీ పరిధి పెద్దకొండేపూడి గ్రామానికి వెళ్లే దారిలో ఊరికి కూత వేటు దూరంలో గల రామ పుత్రయ కోళ్లు ఫారం సమీపంలో కోళ్ల వ్యర్థాలు కుళ్లి చుట్టు ప్రక్కల పొలాల్లో దుర్వాసన వస్తున్నదని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు విలేకరులతో మాట్లాడుతూ రాత్రింబవళ్లు తేడా లేకుండా పొలంలో పనులు చేసుకుంటామని అలాంటిది పనులు చేసుకోవడానికి వీలు లేకుండా సుమారు రెండు టన్నులు చనిపోయిన కోళ్లను రోడ్డు పక్కన పడేశారు అని వీటి వల్ల అవి కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతూ రోడ్డు పై ప్రయాణంతో పాటు పొలంలో పనులు చేసుకోలేకపోతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై పంచాయితీ అధికారులకు, మండల అధికారులకు తెలిపినా ఏ విధమైన చర్యలు లేవని అన్నారు. ఈ దుర్వాసన సాయంత్రం సమయాల్లో గ్రామంలోకి వస్తూ పిల్లలు, వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని, తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్నారని అన్నారు. దీనిపై అధికారులు స్పందించి ఈ వ్యర్థాలను తొలగించి ఎటువంటి దుర్వాసన లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యకు ప్రోత్సాహం

విశాలాంధ్ర - నిడదవోలు : విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం అత్యధిక నిధులు వెచ్చిస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ యలగడ బాలరాజు అన్నారు శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పర్యవేక్షణలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఇందిరానగర్ లోని లాలాలజ పతిరాయ్ మున్సిపల్ హైస్కూలులో మంగళవారం నిర్వహించారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రభుత్వ సర్టిఫికెట్లు, మెడల్స్ తో పాటు రూ 3వేలు,2 వేలు,వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకాలను యలగాడ బాలరాజు అందజేశారు. కార్యక్రమంలో పోలిరెడ్డి విజయకుమార్,బండారు పద్మ, ప్రధా నోపాధ్యాయులు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం

విశాలాంధ్ర - ఉంద్రాజవరం: జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంను మంగళవారం మండల కేంద్రం ఉంద్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా జూన్ 26 నుండి జులై 16 వ తేదీ వరకు జరిగే లెప్రసీ (ఎల్ సి డి సి) సర్వే లో భాగంగా ఆశాలు, వాలంటీర్లు కలసి ప్రతి ఇంటిని దర్శించి, కుటుంబంలో ఎవరైనా లెప్రసీ లక్షణాలు కలిగి ఉన్నారా లేదా అని పరిశీలించాలన్నారు. వివరాలు నమోదు చేసుకుని పి.హెచ్.సి కి డైలీ రిపోర్ట్ పంపించాలని, కుష్టు వ్యాధిని ముందుగా గుర్తించడం వలన 6 నెలలు ఎం డి టి చికిత్స ద్వారా పూర్తిగా తగ్గించవచ్చని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతు ప్రతి ఆశా వర్కర్ కు ఇచ్చిన టీం నెంబర్ ప్రతి ఇంటిని విజిట్ చేసి వివరాలు సేకరించి, తరువాత ఇంటి గోడపై కనిపించే విధంగా, గృహంలో ఎంత మందిని పరీక్ష చేసారు అనేది చాక్ పీస్ తో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ వైద్యాధికారి డా..ఉషా దేవి పబ్లిక్ హెల్త్ నర్స్ కే డి వి ఎల్ కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు జి శ్రీనివాసు, కే. సుభాషిణి, నాగమణి, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో 52 పోస్టుల ఖాళీ

విశాలాంధ్ర-దేవరపల్లి: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయాల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థలలో 52 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి దేవరపల్లి శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 129 పోస్టులు ఉండగా 52 పోస్టులు భర్తీ కావలసి ఉందని అన్నారు. జిల్లాలో నరసాపురం శాఖ గ్రంథాలయంలో అదనపు గదుల నిర్మాణానికి ఒక కోటి 25 లక్షలు తణుకు శాఖ గ్రంథాలయానికి ఒక కోటి మూడు లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు.

పవన్ కళ్యాణ్ కాకినాడ నుంచి పోటీ చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరం నుండి తనపై పోటీ చేసి గెలవాలని తాను విసిరిన సవాల్‌కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని నగర శాసనసభ్యులు ద్వారంపూడి చంద్ర శేఖరరెడ్డి అన్నారు. కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు ద్వారంపూడి, కురసాల కన్నబాబు ఎంపీ వంగా గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ తనపై చేసిన వ్యక్తిగత దూషణలు, ఆరోపణలను నిరూపించి, కాకినాడ నగరం నుంచి 2024 లో తనపై పోటీ చేసి గెలవమని సవాల్ చేసానన్న విషయం గుర్తు చేసారు. సవాల్ స్వీకరించకపోతే, సభలో మాట్లాడిన మాటలు, ఆరోపణలు అబద్ధం అని ప్రజలు గ్రహిస్తారని అన్నారు. జనసేన పార్టీకి చంద్రబాబు నాయుడు గతి తప్ప జెండా, అజెండా లేదని ఎద్దేవా చేశారు. తన వ్యాఖ్యలపై కందుల దుర్గేష్, పంతం నానాజీ, ముత్తా శశిధర్ సమాధానం చెప్పడంపై స్పందిస్తూ మీరు పోటీ చేయడానికి సీటు ఉందో, లేదో తెలుసుకోవాలని సూచించారు. కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత మాట్లాడుతూ గత వారం రోజులుగా వారాహి యాత్రలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్న మాటలు అభ్యంతరకరంగా, జుగుప్సాకరంగా ఉన్నాయని అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆత్మ పరిశీలన చేసుకుని తాను మాట్లాడే భాష మార్చుకోవాలన్నారు. అవసరం కోసం రాజకీయాలు చేయడం, అప్పుడప్పుడు యాత్రలు చేయడం పవన్ కళ్యాణ్ కే చెల్లిందని కన్నబాబు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, జడ్పీటీసీలు నులుకుర్తి రామకృష్ణ, యాళ్ళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సోయం బాపురావునుగా అనర్హుడిగా ప్రకటించాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : ఆదిలాబాద్ యంపి సోయం బాపురావు ను ఆపదవికి అనర్హుడు గా ప్రకటించాలని మాలమహాసభ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ బొంతా శ్యామ్ రవి ప్రకాష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యంపి ల్యాండ్స్ నిధులను సొంత ప్రయోజనం కొరకు వాడుకోవడం నేరమని ప్రజాప్రతినిధ్య చట్టం 1951సెక్షన్ 8 క్రింద చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల బహిరంగ సభలో మాట్లాడుతూ మతమార్పిడి చేస్తున్న 12మంది పాస్టర్లు గుండెల్లో బుల్లెట్లు దించుతానని ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మతవిద్వేషాలు రెచ్చగొట్టడం అతని దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అతనిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. దేవరపల్లి మండలం అల్లంట్ల గ్రామంలో గ్రామ సచివాలయ నిధుల నుండి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక నిధులు మంజూరు చేస్తున్నారని నిధులతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, గోపాలపురం ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్ రావు, ఎంపీటీసీ రాయుడు వెంకటరావే తదితరులు పాల్గొన్నారు.

కవి ధర్మోజీరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర - రాజోలు : కవి, రచయిత, కీ.శే. డాక్టర్ గుఱ్ఱం ధర్మోజీరావుకు రాజోలులో దళిత చైతన్య వేదిక సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. గుఱ్ఱం ధర్మోజీరావు వర్ధంతి కార్యక్రమాన్ని దళిత చైతన్య వేదిక సభ్యులు మంగళవారం రాజోలులో ఘనంగా నిర్వహించారు. తొలుత ధర్మోజీరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ ధర్మోజీ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక సభ్యులు మాట్లాడుతూ గుఱ్ఱం ధర్మోజీరావు పద్య సాహిత్యంలో చిరస్మరణీయమైన సేవలందించారన్నారు. డాక్టర్ గుఱ్ఱం ధర్మోజీరావు ఉభయ రాష్ట్రాలలో సంస్కృతంలో సుప్రభాతాలను, ఉదాహరణ కావ్యాలను రచించి ఉదాహరణ కవి వల్లభగా పేరుగాంచిన మహా కవి అని నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ చిలకపాటి శ్రీధర్, సోడదాసు బాబూరావు, మట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ పద్మనాభం కాపు కుల ద్రోహి

విశాలాంధ్ర - అమలాపురం : మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కాపు కుల ద్రోహి అని సీనియర్ కాపు నాయకులు త్సవటపల్లి నాగ భూషణం విమర్శించారు. పవన్ కల్యాణ్‌కు లేఖ రాయడంపై నాగభూషణం మండిపడ్డారు. కాపుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ముద్రగడ పై నాకు ఉన్న సదభిప్రాయం ఈ రోజుతో పోయిందంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'పదవులు ఆశించి కాపు సామాజిక వర్గాన్ని జగన్‌కు తాకట్టు పెట్టే కొందరు కాపు నాయకులు లిస్టులో ముద్రగడ నేడు చేరినట్లు అయ్యిందని అన్నారు. కాపులు రిజర్వేషన్ కోసం ముద్రగడ చేసిన ఉద్యమాలు చిత్త శుద్ధితో చేసినా ఇప్పుడు అవి రాజకీయ లబ్ది కోసం అని తేలిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను కాపాడేందుకు ముద్రగడ అనవసర వ్యాఖ్యలు చేయకుండా నోరుమూసు కుని కూర్చుంటే మంచిదని నాగ భూషణం హితవు పలికారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కరప రెవెన్యూ కార్యాలయం పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - కరప : కరప మండల రెవెన్యూ కార్యాలయంను మంగళవారం కాకినాడ ఆర్డీఓ ఎన్‌వివి సత్యనారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు ఆర్డీవో సత్యనారాయణకు వివిధ రెవెన్యూ రికార్డులను అందించారు. కాకినాడ ఆర్డీవోగా ఎన్‌వి సత్యనారాయణ నూతనంగా బాధ్యతలు తీసుకొని తొలి సందర్శనకావడంతో, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, ఆర్ఐ మాచర్రావ్, వీఆర్వోలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీవో పెనుకుదురులో జగనన్న భూ సర్వేలో భాగంగా సరిహద్దు రాళ్లను పరిశీలించారు. నడకుదురులో పంచాయతీ ఈవోతో కలిసి సచివాలయ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న భూ సర్వే, రైతులకు అందిస్తున్న పట్టాలను సత్వరమే పూర్తి చేసి రైతులకు అందించాలన్నారు.

పాలు వెల్లువను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : మహిళా సాధికారతకు, ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ సూచించారు. జగ్గంపేట సచివాలయం 1 వద్ద ఎంపీడీఓ వసంతకుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న పాలవెల్లువ నూతన ప్రాజెక్టును సీఎం జగన్ తీసుకువచ్చారని, ఈ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ అందరూ ఈ సహకార సంఘంలో చేరాలన్నారు. జగ్గంపేట రూటు ఆఫీసర్ మాట్లాడుతూ కానీసం 11 మందితో సంఘం ఏర్పాటు అవుతుందని, గరిష్ట పరిమితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేషబాబు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ బడ్జెట్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో ఎంపిడిఓ నాతి బుజ్జి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ లేబర్ బడ్జెట్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేసారు. హార్టి కల్చర్‌కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేసారు. ఈ సమావేశములో ఎంపిడిఓ నాతి బుజ్జి, ఎపిఒ, కె విజయ భారతి, ఇసి చక్రపాణి మరియు ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

గోదావరిలో దూకి యువకుడి గల్లంతు

విశాలాంధ్ర - మామిడికుదురు : మండల పరిధిలోని కొమరాడ గ్రామానికి చెందిన చెల్లింగి నాగ ప్రసాద్ అనే యువకుడు మంగళవారం పాశర్లపూడి వారధి పై నుండి వైనతేయ నదిలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న నగరం ఎస్ఐ షేక్ జానీ బాషా తన సిబ్బందితో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. నాగ ప్రసాద్‌కి భార్య, కుమారుడు ఉన్నారు. తాపీ మేస్త్రిగా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని, ఆర్థిక పరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు పలువురు భావిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నగరం ఎస్ఐ షేక్ జానీ బాషా తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - రాజానగరం : క్రమం తప్పకుండా ప్రతిరోజు యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం లోని విద్యా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుబ్బారావు అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నన్నయ్య వర్సిటీ విద్యా కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధ్యక్షతన మంగళవారం వివిధ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగ ప్రతిరోజు చెయ్యాలని పిలుపునిచ్చారు.ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ భారత ప్రభుత్వం,రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సూచనల మేరకు యోగ పై విద్యార్థులకు అవగహన కల్పించేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించామ న్నరు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కళాశాల సహాయ ఆచార్యులు ఆర్.సాంబశివరావు, డాక్టర్ ఎన్.సుజాత,డాక్టర్ ఆర్.ఎస్.వరహాలదొర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - అనపర్తి : కుతుకులూరులో దాతల సహకారంతో సమకూర్చిన సబ్బెళ్ల సామన్ల రెడ్డి సంక్షేమ సంఘానికి, గ్రామంలో పౌష్టికాహారంతో ఇబ్బంది పడుతున్న పిల్లలను గుర్తించి బంగారు కొండ కిట్లను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ దాతలందరి సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వలన ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గొల్లు హేమ తులసి సురేష్, నల్లమిల్లి కాంతమ్మ అమ్మిరెడ్డి (పెడపర్తి),వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొలకరి జల్లులతో పులకరించిన భూమాత

- కాలువ ఆధారిత రైతుల ఎదురుచూపులు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘవృతమై తొలకరి జల్లులతో మొదలై ఒక మోస్తరు భారీ వర్షం పడడంలో భూమాత పులకరిం చింది. వర్షంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఇప్పటికే బోర్ సదుపాయం ఉన్న పొలంలో ఖరీఫ్ కు అవసరమైన ఆకుమడులు పోసుకున్నారు. ఇక సాగు కాలువ పై ఆధార పడిన పొలంలో రైతులు మాత్రం తొర్రిగడ్డ కాలువ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. గత ఏడాది జూన్ నెల మొదటి వారంలోనే కాలువ విడిచిపెట్టి రైతులను తుపాన్ల బారిన పడకుండా చర్యలు తీసుకున్న అధికారులు, నాయకులు ఈ సంవత్సరం జూన్ 20 వచ్చినా కాలువ పై పనులు కొనసాగుతుండడంతో అధికారులకు సైతం కాలువ ఎప్పుడు వదులుతారో స్పష్టత లేదు. దీనితో రైతులు ఆకుమడులు ఎప్పుడు పోసోకోవాలోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నాయకులు, అధికారులు స్పందించి కాలువ నీటి విడుదల పై రైతులకు స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

వేగవంతంగా భీమవరం పట్టణ అభివృద్ధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం పట్టణాన్ని వేగవంతంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గత నాలుగేళ్లుగా చూస్తే ఇప్పటివరకు భీమవరం పట్టణ అభివృద్ధికి రూ. 62 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగిందని, ప్రతి వార్డులోను సిసి రోడ్ల నిర్మాణంతోపాటు డ్రైనేజీ నిర్మాణాలు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పై ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో రూ.7 కోట్ల 17 లక్షల నిధులతో చేపట్టే పనులకు త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి ప్రతి వారం కూడా నివేదికలను అందించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. చేపల మార్కెట్లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే మాదిరిగా ఏడవవార్డులోని లెప్రసి కాలనీలో కూడా కమ్యూనిటీ హాల్ నిర్మాణా నికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆర్టీసీ డిపో వెనుక, రూపాంతరం దేవాలయం వద్ద మెయిన్ డ్రైన్ లను అభివృద్ధి చేయనున్నా మని అన్నారు. అమృత పథకంలో ఇప్పటికే పూర్తయిన రెండు మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న డిఇ, ఏఈ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రస్తుతం సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది జగనన్న లేఔట్లకు సంబంధించి గృహ నిర్మాణాల వర్కులో ఉన్నందున వారి సేవలను మున్సిపాలిటీకి వినియోగించు కోలేక పోతున్నామని, అందుకే మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న డిఇ,ఏఈ పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారితో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. విస్సాకోడేరు లే అవుట్ లో జగనన్న కాలనీలో లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేశారని, లేఔట్లోకి ఇంటి నిర్మాణ మెటీరియల్ తీసుకెళ్ళేందుకు వెంటనే రహదారిని నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం లోనే భీమ వరం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ, ఎంఇ త్రినాధరావు, డిఇలు తోట నారాయణరావు, విజయ్, ఏఈలు శ్రీనివాస్, నవ్య, కృష్ణమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

భీమడోలు ఎంఈవో-2 గా భాస్కర్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-భీమడోలు: మండలంలో విద్యావ్యాప్తికి కృషి చేస్తానని నూతనంగా భీమడోలు ఎంఈవో -2గా బాధ్యతలు స్వీకరించిన ఎ వి ఎస్ ఎన్ భాస్కర్ కుమార్ తెలిపారు. కొత్తూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఏలూరు ఏఎంవో ఇన్‌చార్జిగా కొనసాగుతున్న భాస్కర్ కుమార్ భీమడోలు ఎంఈవో-2 గా మంగళవారం బదిలీపై వచ్చారు. విద్యావ్యాప్తికి తాను చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయులు, ప్రముఖుల సహాయసహకారాలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు కేటాయించిన పలు పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది రక్తదానం

విశాలాంధ్ర-భీమడోలు: రక్తదాతలు అరుదుగా ఉండే వేసవిలో సైతం రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రక్తదాతలు అభినందనీయులని భీమడోలు సామాజిక ఆరోగ్యకేంద్రం రక్తనిల్వ కేంద్రం, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వి. రావిపాల్ తెలిపారు. మంగళవారం భీమడోలు సామాజిక ఆరోగ్యకేంద్రం వేదికగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది, భీమడోలుకు చెందిన న్యాయవాదులు, దాతలు పలువురు రక్తాన్ని దానం చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రావిపాల్ మాట్లాడుతూ రక్తదానం పట్ల అపోహలు విడాలని కోరారు. రక్తదానం వల్ల పలువురి ప్రాణాలు కాపాడడంతో పాటు ఆరోగ్య రక్షణ జరుగుతుందనన్నారు. కేంద్రం ద్వారా రక్తం అవసరమైన రోగులకు వివిధ రూపాలలో విడదీసిన రక్తాన్ని స్వచ్ఛందంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఆల్బర్ట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రష్మి, వైద్య సహాయక సిబ్బంది పాపారావు, అనిల్, పరమేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీల భరోసా బాట

విశాలాంధ్ర- ముసునూరు: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బి.సి లకు చేసింది ఏంలేదని టిడిపి రాష్ట్ర సగర సాధికారక కన్వీనర్ జంపిన శ్రీనివాసరావు విమర్శించారు.సోమవారం రాత్రి మండల కేంద్రమైన ముసునూరు రైస్ మిల్లు సెంటర్ వద్ద బి.సి ల భరోసా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జంపిన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కడమే తప్ప బి.సీ లకు ఓరిగిందిఏం లేదని ,నాల్గు సంవత్సరాల పాలనలో టిడిపి నాయకుల పై కక్ష పూరిత పరిపాలన కోనసాగిస్తున్నారన్నారు.బి.సి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పక్కన పెట్టి వ్యవసాయ రంగంలోవున్న పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు పెట్టిరైతులను ఇబ్బందిపెట్టాలని చూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ ,రాష్ట్ర సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ గజ్జల గణేష్,సర్పంచ్‌లు కోండేటి విజయలక్ష్మి బాబి ,టి.రాధిక సత్యనారాయణ,ఉపసర్పంచ్ తోట శ్రీనివాసరావు, టిడిపి నియోజక వర్గ క్లస్టర్ గారపాటి నరసింహారరావు,సగర సాధికర సభ్యుడు సక్కా యోహెన్,మాజీ చక్కపల్లి ఉపసర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు, అభివృద్ధికై అనేక పథకాల ద్వారా పాఠశాలలను నవీకరిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు మించిన సౌకర్యాలను కల్పిస్తున్నారని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలను పొందాలని సర్పంచ్ చికిలే మంగతాయారు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో 10వ తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయు లు శనివారపు ప్రసాద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువులో రాణిస్తూ రాష్ట్రస్థాయిలో ఆణిముత్యాలుగా పేరు తెచ్చు కోవాలన్నారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ చుండూరి ముసలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మన విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రవేశపెట్టారని,ఇది విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు ఆణిముత్యాలుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎంపికైన విద్యార్థినిలు చెలపాటి మాధురి, చిగురుపాటి లలితా హెప్సిభా, కాకి యజ్ఞశ్రీలకు మెడల్, సర్టిఫికెట్ మరియు నగదు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీమతి వీరవల్లి కనక ఉపారాణి, ఊట జ్యోత్న, వార్డు మెంబర్ మేడే ప్రియదర్శిని, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తొక్కోడు డ్రెయిన్ ఆక్రమణలు తొలగించి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలో తొక్కోడు డ్రెయిన్ కు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ డ్రెయిను పరిధిలో సుమారు మూడు వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రెండు, మూడు దశాబ్దాలుగా తొక్కోడు డ్రెయిన్ వెంబడి ఆక్రమణలు కొనసాగు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో డ్రెయిన్ వెడల్పు క్రమేణా తగ్గిపోతోంది. కొన్ని చోట్ల గట్టు ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. నందమూరిగరువులో తొక్కోడు డ్రెయిన్ ఆక్రమించుకుని చెరువు తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. సుమారు 70 లింకుల వెడల్పు ఉన్న తొక్కాడు గట్టును ఆక్రమించుకొని ఇప్పటికే కొంత మంది రైతులు చెరువులు తవ్వుకున్నారని, దీంతో ఎగువ ప్రాంత ఆయకట్టుకు వెళ్లేందుకు సక్రమమైన దారి లేకుండా పోతోందని స్థానిక రైతు కొప్పినీడి శ్రీనివాసరావు మరికొందరు రైతులతో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఫిర్యాదు చేశారు. వీరవాసరం మండలంలో నందమూరు గరువు నుంచి ప్రారంభమయ్యే తొక్కోడు డ్రెయిన్ బాలేపల్లి మీదుగా మత్స్యపురి వరకు ప్రవహిస్తోంది. ఆయా గ్రామాల పరిధిలో వేలాది ఎకరాల్లో మురుగు ఈ డ్రెయిన్ నుంచి బయటకు వెళ్లాల్సి ఉంది. ఈ డ్రెయిన్ వెడల్పు గతంలో 40 నుంచి 60 అడుగులు ఉండేదని రైతులు చెబుతున్నారు. గట్టు వెంబడి వందలాది ఎకరాల్లో అక్వా చెరువులు ఉన్నాయి. వాటి యజమానులు ఏటా చెరువుల మరమ్మతుల పేరిట వాటిలో మట్టి తీసి గట్టు వెంబడి పోసి ఆక్రమిస్తున్నారని దిగువ ప్రాంతాల రైతులు ఆరోపిస్తున్నారు. అక్వా చెరువు లకు సంబంధించిన విద్యుత్తు పరివర్తకాలు కాలువ గట్టుపై ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నా మని వాపోతున్నారు. ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగించాలని సంబంధిత శాఖాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సర్వే అధికారులు, ఆక్రమణదారుల ఒత్తిడికి తలొగ్గి సర్వేను మధ్యలోనే నిలుపుదల చేసి వెళ్లిపోయారని చెబుతున్నారు. దీంతో ఆక్రమణదారులు మరోసారి వారి చెరువులు తవ్వి తొక్కోడు గట్టుపై మట్టి వేసి రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు.తొక్కొడు డ్రెయిన్ గట్టు వెంబడి సుమారు 70 ఎకరాల ఆయకట్టు రైతులు రాకపోకలు సాగిస్తూ ఉంటారని, ఇంతటి ప్రాధాన్యత ఉన్న తొక్కొడు డ్రైయిన్ పూర్తిస్థాయిలో సర్వే చేసి వాస్తవ హద్దులను గుర్తించాలని రైతులు కోరుతున్నారు.

పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండలం మడకం వారి గూడెం గ్రామంలో జనసైనికులు ఊకే నాగేశ్వరావు కుమార్తె వివాహానికి జనసేన నాయకులు మంగళవారం బుచ్చిరాజు గ్రామస్థులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి సిరి బాలరాజు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ హాజరువ్వడం జరిగింది.వివాహానికి జనసైనికులు బరగడ గోవిందరావు, నాగు, సరిపల్లి అప్పారావు, కుంజా గోవిందరావు, బరగడ పవన్, పాయం ప్రవీణ్,కోటం ప్రశాంత్, నారం సునీల్ తదితరులు పాల్గొన్నారు. పెండ్లి కుమార్తెను జనసేన నాయకులు ఆశీర్వదించారు.

తహసీల్దారుకు వికలాంగుల వినతిపత్రం

విశాలాంధ్ర - పాలకొల్లు: వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళ వారం పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన మెమోరాండం సమర్పించారు. ప్రస్తుతం ప్రభుత్వం తమకు ఇస్తున్న రూ.3వేల పెన్షన్ ను, రూ.6వేలకు పెంచాలని నినాదాలు చేశారు. 32 హక్కులతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. విహెచ్ పిఎస్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు పసుపులేటి డేవిడ్ రాజు, పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - పెనుమంట్ర:పెనుమంట్ర మండలంలో నాడు - నేడు పనులను పరిశీలనకు సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్ పి. ప్రశాంతి.పెనుమంట్ర ప్రాథమిక పాఠశాల (ఎల్ ఈ)కోడిగుడ్డు సైజును, కలర్ కోడ్, బరువును స్వయంగా కలెక్టర్ పి. ప్రశాంతి పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పిల్లలు వస్తున్నారు. వచ్చిన పిల్లలకు మెనూ ప్రకారం వండి పెడుతున్నారా విద్యార్థులందరికీ బ్యాగులు, పుస్తకాలు, దుస్తులు అందాయో లేదో అడిగి తెలుసుకున్నారు. కొందరు పిల్లలకు యూనిఫామ్ లేకపోవడంతో ఉపాధ్యాయురాలని ప్రశ్నించారు.చిన్నపిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యాబుద్ధులు నేర్పించాలని ఆమె అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, చిన్నారులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పిల్లలకు ఉన్న అసౌకర్యాలను గుర్తించి ఆ శాఖ వారికి వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. నాడు - నేడు పనులు ప్రారంభించకపోవడంతో సంబంధిత శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవిన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-పోడూరు: మండలం లోని తూర్పు పాలెం,పండిత విల్లూరు, జగన్నాధపురం గ్రామాలలో మంగళవారం కౌలు రైతులకు కౌలు కార్డులపై అవగాహన సదస్సులు జరిగాయి.మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి. సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ డి. రాజేష్ లు కౌలు కార్డులు వాటి ఉపయోగాలను వివరించారు. కౌలు రైతులు కౌలు కార్డులను పొంది పంట రుణాలను పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు మల్లేశ్వరి, శ్రీనివాస్ రావు, స్వామి, రైతు భరోసా కేంద్రం అసిస్టెంట్ లు వై. హారిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కలిదిండి: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో అధ్యక్షులు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం మండలంలోని మట్ట గుంట గ్రామంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రా జు. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్ర రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో తిరుగుతూ తెలుగుదేశం పార్టీ పటిష్ట కొరకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోనాపతి. వెంకటేశ్వరరావు, తిరుమని. పాండురంగారావు, తిరుమల శెట్టి. పరశురాముడు, వెంకటేశ్వరరావు, నరసింహ స్వామి, మోకా. శంకర్, కోనాపతి. వీర్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

విశాలాంధ్ర -తణుకు : నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ,విద్యా గారపాటి (అమెరికా) సంయుక్త ఆధ్వర్యంలో తణుకు నియోజక వర్గంలోని ఇరగ వరం గ్రామంలో తానా ఉత్తర అమెరికా, గ్రేస్ ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను మంగళవారం నిర్వహించారు. టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ తణుకు మాజీ మున్సిపల్ వైస్ చెర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంప్ లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు,వినికిడి పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తానా అమెరికా, గ్రేస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు.400 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, ఇరగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వేండ్ర జనార్ధన్, క్లస్టర్ ఇన్‌చార్జి వేండ్ర నాగ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజితో ఇబ్బందులు

విశాలాంధ్ర - బిక్కవోలు : బలభద్రపురం గ్రామంలో "విద్యుత్ లోవోల్టేజ్" సమస్య తీవ్రంగా ఉండి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యతో విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయి.అసలే విద్యుత్ బిల్లుల బాదుడకు విలవిల్లాడుతున్న సామాన్యుడికి ఈ పరికరాల రిపేర్ ఖర్చు అదనపు భారంగా మారుతోంది. విద్యుత్ స్తంభాలుపై కరెంట్ తీగలు బలహీన పడి చాలా చోట్ల తెగిపోతున్నాయి.ఈ సమస్య పరిష్కారానికి ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే వచ్చే సంవత్సరం వేసవికి పరిస్థితి ఇంకా దిగజారే అవకాశం ఉంది. ఈ సమస్యను మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ఆదేశానుసారం బలభద్రపురం తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ వారు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సమస్య పరిష్కారానికై హామీ ఇచ్చారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-దేవరపల్లి:డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బిహెచ్ఐయస్సార్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాల లో డిగ్రీ ప్రవేశానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బిడిఎన్ కుమార్ తెలిపారు. దేవరపల్లిలో ఆయన కళాశాలలో మాట్లాడుతూ ఇంటర్ డిప్లమా సమైన పరీక్షల్లో పాసైన విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. బిఏ, బీకాం, బిఎస్సి కోర్సులలో స్వీకరిస్తామని ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కుమార్ కోరారు.

కౌలు రైతు కార్డులు తప్పనిసరి

విశాలాంధ్ర - ఆలమూరు : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరని తహసీల్దార్ ఐపీ శెట్టి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన ఆలమూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్వోలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ సమీపించటం, కౌలు ఒప్పందాలు జరుగుతుండటంతో దరఖాస్తులు వస్తున్నాయన్నారు. మండలంలో ఈ సీజన్‌లో మొత్తం 3,538 కౌలు కార్డులు మంజూరు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించగా 786 దరఖాస్తులు స్వీకరించామన్నారు. కౌలు రైతులు ప్రతి ఒక్కరు కార్డులను పొందడం వలన మార్కెట్లో ధాన్యానికి తగిన ధర లేనపుడు మద్దతు ధరకు ప్రభుత్వానికి అమ్ముకోవాలంటే కౌలురైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరని, ప్రభుత్వం నుండి పొందే అనేక ప్రయోజనాలు పంట నష్టపరిహారం,రైతు భరోసా, విత్తనాలు,ఎరువులు ఇతర రాయితీలు, పొందడానికి కౌలు రైతు కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక క్యాంపు

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని ప్రజలు తమ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తుందని ఎంపీపీ మందారపు సీతారత్నం వీర్రాజు అన్నారు.మండలంలోని జిఎస్ఎల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఎంపీడీవో బి.రామారావు ఆధ్వర్యంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, వాలంట్రీలతో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఎంపీపీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం చక్కటి వేదిక అవుతుందని అన్నారు. జడ్పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక క్యాంపును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈనెల 23న లాంచనంగా ప్రారంభిస్తారు అన్నారు. ఎంపీడీవో బి.రామారావు మాట్లాడుతూ జూలై 4 నుండి 28 వరకు మండలంలోని గ్రామాల వారీగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆయా అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు ప్రజల ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించడంతో పాటు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవాలని సూచించారు. ప్రత్యేక క్యాంపు ద్వారా సచివాలయం ద్వారా నిర్వహిస్తున్న 540 సేవలకు సంబంధించిన అర్జీలు వెంటనే పరిష్కారం చెందుతాయని చెప్పారు. ఈ క్యాంపులో ఏ విధమైన రుసుములు చెల్లించనవసరం లేదని ఎంపీడీవో స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్,మండల ప్రత్యేక అధికారిని పి. వీణాదేవి, తహశీల్దార్ పవన్ కుమార్ సిడిపివో టి. నాగమణి వివిధ శాఖల అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బంగారుకొండ పథకం చంటి పిల్లలకు వరం

విశాలాంధ్ర-దేవరపల్లి :బంగారు కొండ పథకం చంటి పిల్లలకు వరం లాంటిదని దేవరపల్లి ఎంపీపీ దుర్గారావు వెల్లడించారు దేవరపల్లి పంచాయతీ కార్యాలయంలో 9 మంది పిల్లలకు బంగారు కొండ కిట్లను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో పౌష్టిక ఆహారం లోపం గల 24 మందిని గుర్తించామని ఆయన వెల్లడించారు దేవరపల్లిలో 9 మందికి పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు సూపర్వైజర్లు 9 మందిని నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడియం వీర కుమారి ఎంపీడీవో కృష్ణంరాజు ఉప సర్పంచ్ వెలగా సాంబశివరావు వైసీపీ నేతలు కడిమి రాజు దుగ్గిన ప్రసాద్ దుగ్గిన గంగాధరరావు ఈవోపీఆర్ ఆర్డి బి రామచంద్ర రావు పంచాయతీ కార్యదర్శి రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓ-2గా వెంకట సుబ్బరాజు బాధ్యతలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన ఎంఈఓ-2 పదవులు నియామకంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలో నూతన ఎంఈఓ-2గా పి వెంకట సుబ్బరాజు మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎంఈఓ డి. మురళి సత్యనారాయణను నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బదిలీ చేశారు. ఈ బదిలీలు సాధారణ బదిలీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నతాధికారుల ఉత్తర్వులు ద్వారా జరిగాయి. ఆలమూరు ఎంఈఓ-1 పోస్టు ఖాళీగా ఉంది. త్వరలో పూర్తి అవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యావ్యవస్థపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచేలా తన వంతుగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఎక్కడ ఎటువంటి డ్రాప్ అవుట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులను సిబ్బందిని కలుపుకుంటూ విద్యాభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. అనంతరం బాధ్యతలను స్వీకరించిన వెంకట సుబ్బరాజును మండలంలోని ప్రధానోపాధ్యా యులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయనకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి శ్రీ కేశవస్వామి వారి దేవాలయం సెంటర్లో వారాహి యాత్రలో భాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 21వ తేదీన ముమ్మిడివరం విచ్చేస్తున్న సందర్భంగా సభా ప్రాంగణంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు.

ప్రజల కోసమే కవితలు సంధించిన యాసలపు

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రజల కోసమే నిరంతరం ఆలోచించడం, ప్రజల కోసమే పని చేయడం, ప్రజల కోసమే కవితలు రాయడం అందరికీ చెల్లుబాటు కాదని, కానీ అన్ని రంగాలను కలగలిపి పని చేసిన యాసలపు సూర్యారావుకే దక్కుతుందని, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజా సూరిబాబురాజు అన్నారు. యాసలపు సూర్యారావు 11వ వర్ధంతి సందర్భంగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు జోస్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిదిగా సూరిబాబు రాజు హాజరయ్యారు. అనేక సంవత్సరాల పాటు రాజకీయంగా వివిధ మార్గాలు ఉన్నా ఎంతో ఆప్యాయతతో మెలిగారన్నారు. ప్రజల కోసం పని చేసిన వారు ఎప్పుడు ప్రజల్లో బతికే ఉంటారన్నారు. అద్దేపల్లి ప్రభు కవిత్వభాష అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో మార్ని జానకి రామ చౌదరి, కొత్త శివ, చల్లా విశ్వనాథం, గంగారత్నం, పూడి శ్రీనివాస్, రొంగల వీర్రాజు కేదారి నాగు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డి. కృష్ణ, డి.సత్యనారాయణ, అమృత, నమ్రత, కూనిరెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి ఎంఈఓ 2గా మక్కా చిన్నారావు

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలం ఎంఈఓ 2గా మక్కా చిన్నారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కాజులూరు మండలం కుయ్యేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యా యుడుగా పనిచేస్తున్న చిన్నారావు ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో కిర్లంపూడి మండలాన్ని ఎంచుకున్నారు. చిన్నారావు స్వగ్రామం కిర్లంపూడి మండలం చిల్లంగి కావడం విశేషం. ప్రాదిమిక విద్య చిల్లంగి, పాఠశాల విద్య కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరి రావు పంతులు ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ను చదువుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ పుట్టి పెరిగిన మండలంలో ఎంఈఓ 2గా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎంఈఓ 2గా బాధ్యతలు స్వీకరించిన చిన్నారావును ఎంఈఓ టి జోసెఫ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థికి సీఎం చేతులమీదుగా అవార్డు

విశాలాంధ్ర - కాకినాడ : సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌కు చెందిన విద్యారి ఎన్ సత్యలక్ష్మణ్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హైయర్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన స్టేట్ ఎక్సలెన్స్ ఇన్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్. సుగుణ రెడ్డి తెలియజేసారు. విజయవాడ 'ఎ' కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థి ఎన్.సత్యలక్ష్మణ్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జ్ఞాపిక, తృతీయ బహుమతిగా రూ.50,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం, శాలువతో సత్కరించారు. విద్యార్థి తల్లితండ్రులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మెమొంటో, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మంచి ప్లేస్‌మెంట్స్ అందించడంతోపాటు, విద్యార్థులను అనేక రంగాలలో, వారి నైపుణ్యమును వెలికితీసి వారికి మరింత ప్రోత్సాహన్ని ఇస్తున్న ఆదిత్య విద్యాసంస్థలను ప్రశంసించారు.

మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తికి జైలు శిక్ష

విశాలాంధ్ర - కాకినాడ : మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తికి కాకినాడలోని నాలుగవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆరు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈనెల 1వ తేదీన కాకినాడ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సినిమా రోడ్డులో వాహనాలను ఇన్స్పెక్టర్ ఏ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. కాజులూరుకు చెందిన చోడిశెట్టి సత్య స్వామి మద్యం సేవించి వాహనం నడపడంతో అదుపులోకి తీసుకున్నారు. సత్య స్వామిని మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి నిరూప భాంజ్ డియో 6 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ వాహనదారులను కోరారు.

రైతులకు పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ పంట మునిగింది-పరిహారం ఇవ్వండి అనే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. రైతుల నుండి పంట నష్ట పరిహారం వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ చంద్రబాబు నేరుగా కోనసీమ జిల్లలో గోదావరి జిల్లాలో పర్యటిస్తేనే కాని ఈ ప్రభుత్వానికి రైతుకు నష్ట పరిహారం ఇవ్వాలని జ్ఞానం కలుగలేదని, రైతు నుండి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందంటే కేవలం చంద్రబాబు దయ వలనే, తేమ శాతం పేరుతో రైతుల నుండి బస్తా దగ్గర వంద రూపాయలు అదనంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సఖుమల్ల గంగాధర్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బర్ల అప్పారావు,గ్రామ నాయకులు అడ్డగార్ల శివ, రొంగల శ్రీను, బస్వా నాగ సత్తులు, మిడతాన బాబులు, అడ్డగార్ల నాగేశ్వర రావు, దేవరకొండ తాతారావు, సీలు ఏసుబాబు నాయకులు నెక్కల సత్యనారాయణ, జవ్వాది జోగేశ్వర రావు, మలిరెడ్డి వెంకటరమణ, బత్తిన చక్రపాణి, రామిరెడ్డి అప్పన్న, యాతం మురళి కృష్ణ, మాదేపల్లి వెంకటరమణ, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.